అయిజ మండలాభివృద్ధికి కృషి చేయాలి

ఎమ్మెల్సీని శాలువాతో సన్మానిస్తున్న సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రాముడు

అయిజ, ఆగస్టు 8: అయిజ మండలాభివృద్ధికి కృషి చేయాలని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డిని అయిజ సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రాముడు కోరారు. గురువారం ఎమ్మెల్సీని ఆయన స్వగ్రామంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అయిజ మండలంలో అత్యధిక జనాభా ఉందని, అందుకు తగ్గట్లు డిగ్రీ, బాలికల జూనియర్, పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలల ఏర్పాటుతోపాటు రోడ్లు, వంతెనలు ఆధునీకరణ చేయాల్సి ఉందని వివరించారు. కళాశాలల విద్యార్థులకు ఎస్సీ, బీసీ వసతి గృహాలు ఏర్పాటు చేస్తే విద్యాభివృద్ధికి బాటలు వేసేందుకు అవకాశం ఉంటుందని, ఆ దిశగా సహకరించాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

ప్రతి ఎకరాకూ సాగునీరందించడమే లక్ష్యం

● ఎమ్మెల్యే మేఘారెడ్డి

బుద్ధారం కాల్వను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

గోపాల్‌పేట, ఆగస్టు 8 : నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకూ సాగునీరందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కేఎల్ఐ డిస్ట్రిబ్యూటర్-5, డిస్ట్రిబ్యూటర్-8 ప్రధాన కాల్వలతోపాటు బుద్ధారం పెద్దచెరువు, కుడి, ఎడమ కాల్వలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ... 15 రోజుల వరకు రైతులకు సాగునీటి అవసరం ఎక్కువగా ఉంటుందని, నిరాటంకంగా నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. రానున్న కాలంలో బుద్ధారం గండి ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా మార్చుకుందామని తెలిపారు. ఇంట్రిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటుకోసం భూసర్వే పూర్తయిందని ఆయన తెలిపారు. అనంతరం ఆయన బుద్ధారం గండి ఆంజనేయస్వామి ఆలయ కమిటీ ప్రమాణస్వీకారానికి హాజరయ్యారు. కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

సదరం క్యాంప్‌లు సద్వినియోగం చేసుకోవాలి

గద్వాలటౌన్, ఆగస్టు 8 : జిల్లా దవాఖానలో ప్రతి మంగళ, బుధ, శుక్రవారాల్లో సదరం క్యాంప్‌లను నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్, డీఆర్డీవో నర్సింగ్‌రావు గురువారం ప్రకటనలో తెలిపారు. నూతనంగా పొందే వికలత్వ సర్టిఫికెట్, రెన్యూవల్ పొందేందుకు ముందుగా మీ సేవ కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. 13, 20, 27వ తేదీల్లో కంటి, మానసిక వికలత్వం ఉన్నవారికి, 14, 21, 28వ తేదీల్లో శారీరక వికలత్వం ఉన్నవారికి 9, 16, 23, 30వ తేదీల్లో చెవిటి, మూగ వికలత్వం ఉన్నవారికి క్యాంప్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్యాంప్‌కు హాజరయ్యే వారికి వికలత్వ సర్టిఫికెట్ అదేరోజు అందజేస్తామని తెలిపారు. దివ్యాంగులు క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తక్కశిలలో నాసిరకం పనుల పరిశీలన

పాఠశాల స్లాబ్‌ను చూపిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

ఉండవెల్లి, ఆగస్టు 8: మండలంలోని తక్కశిల జెడ్పీహెచ్ఎస్ మరమ్మతు పనులను ప్రజాసంఘాల నాయకులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్కశిల జిల్లా పరిషత్ పాఠశాలలో మానరమునగాల, ప్రాగటూర్, శేరుపల్లి విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా రూ.45లక్షలతో తరగతి గదుల పైకప్పు నిర్మాణంతోపాటు ఇతర అభివృద్ధి పనులకు కేటాయించినట్లు ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం, సదరు కాంట్రాక్టర్ నాసిరకంగా పనులు చేయడంతో తరగతి గదులు ప్రారంభం కాకముందే పైకప్పు నుంచి నీరు కారుతున్నది. పైకప్పు(స్లాబ్)కు నాసిరకం సిమెంట్, మట్టి ఇసుక, ఇనుప కడ్డీలు వాడడంతోనే అప్పుడే పగుళ్లు వచ్చాయని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం వెచ్చించిన నిధులను సద్వినియోగం చేసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు పాఠశాలను సందర్శించి నాసిరకం పనులు చేయించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల రవి, స్వాములు, నాగన్న, శంకర్‌గౌడ్, బాలకృష్ణ, లింగన్న, చెక్కర రవి, జయన్న పాల్గొన్నారు.

8ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ బిగింపు

గట్టు, ఆగస్టు 8 : స్థానిక 33/11కేవీ సబ్‌స్టేషన్‌లో 8ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ బిగింపు పనులను గురువారం చేపట్టారు. గతంలో సబ్‌స్టేషన్‌లో రెండు 5 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌లు ఉండేవి. ఇంతకుముందు ఒక 5ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేశారు. కాగా సబ్‌స్టేషన్‌లో ఉన్న మరో 5ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను కూడా తొలగించి దాని స్థానంలో 8ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేశారు. ట్రాన్స్‌ఫార్మర్స్ డీఈ శేషగిరావు, ఏడీఈ నాగరాజు, అయిజ ఏడీఈ గోవిందు ఉన్నారు.

ప్రతి శుక్రవారం అరగంట కేటాయించాలి

● వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, ఆగస్టు 8 : ప్రతి శుక్రవారం అరగంట పరిసరాల పరిశుభ్రతకు కేటాయించి ఆరోగ్యంగా జీవించాలని కలెక్టర్ ఆదర్శ్‌సురభి అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా మహిళా సమాఖ్య భవనంలో మహిళా సంఘాల సభ్యులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో దోమల నివారణ కోసం ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. నిల్వ ఉన్న నీటిలో డెంగీ, మలేరియా, టైపాయిడ్ వ్యాధులకు కారకాలైన దోమలు గుడ్లు పెట్టి వ్యాప్తి చెందుతున్నాయని, వాటిని నివారించడానికి పరిసరాలలో నిల్వ నీరు లేకుండా చూసుకోవడమే మార్గమని చెప్పారు. అందువల్ల ప్రతి మహిళ సంఘాల సభ్యులు చొరవ తీసుకోవాలని అన్నారు. శ్రమదానం ద్వారా తమ కాలనీ , వార్డుల్లో ఉండే చెత్త, పిచ్చి మొక్కలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జెడ్పీ సీఈవో యాదయ్య, డీఆర్‌డీవో ఉమాదేవి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి జయచంద్రమోహన్, జిల్లా మహిళా సమైఖ్య అధ్యక్షురాలు భాగ్యమ్మ, వైద్యులు డాక్టర్ సాయినాథ్‌రెడ్డి ఉన్నారు.

వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

వనపర్తి టౌన్, ఆగస్టు 8 : జిల్లావ్యాప్తంగా వీధి కుక్కల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని నాగవరం శివారు ఊరగుట్ట వద్ద గురువారం నూతనంగా నిర్మించిన జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. జిల్లాలో వీధి కుక్కల సంతతిని తగ్గించడానికి రోజుకు కనీసం 10 కుక్కలకు జనన నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని నలుమూలల నుండి వీధి కుక్కలను తీసుకొచ్చి సురక్షితమైన పద్ధతిలో శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు యానిమల్ వెల్ఫేర్ కేర్ సెంటర్ ఏజెన్సీతో ఒప్పందం చేసుకున్నామని, శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు అవసరమైన సదుపాయాలను, సిబ్బందిని సమకూర్చుకోవాలని మున్సిపల్ కమిషనర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారికి సూచించారు.

మహిళా సమాఖ్యలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

డంపింగ్‌యార్డ్‌ను వినియోగంలోకి తీసుకురావాలి

డంపింగ్‌యార్డ్‌లో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్‌ను వినియోగంలోకి తీసుకురావాలని, తడి, పొడిచెత్తను వేరు చేసి ప్లాస్టిక్‌ను అమ్మివేయడంతో పాటు తడిచెత్త నుంచి సేంద్రియ ఎరువులు తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీ నుంచి రోజుకు ఉత్పత్తి అయ్యే చెత్త ఎంతా.. ఎన్ని క్వింటాళ్ల చెత్తను సేకరిస్తున్నారు అనే పూర్తి వివరాలను ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా బయోమైనింగ్‌ను త్వరగా ప్రారంభించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో యాదయ్య, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, శానిటరీ అధికారి ఉమా మహేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

● అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

పెద్దమందడి, ఆగస్టు 8 : పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. మండలంలోని పామిరెడ్డిపల్లి, దొడగుంటపల్లి, వీరాయపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం, ప్రాథమిక పాఠశాలలను గురువారం ఆయన పరిశీలించారు. పాఠశాల పరిసరాలు, మౌలిక సదుపాయాలు, టాయిలెట్స్‌ను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మౌలిక సదుపాయాలు విద్యార్థులకు అందేలా చూడాలన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామాలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి

వనపర్తి టౌన్, ఆగస్టు 8 : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఎంపీడీవోలు, ఎంపీవోలతో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు లక్ష్యం మేరకు మొక్కలు నాటలేదని అగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి వచ్చి పోయే రోడ్డు పొడవునా ఎత్తైన మొక్కలు నాటాలని , ఎవెన్యు ప్లాంటేషన్ ఉన్న ఖాళీ స్థలంలో సైతం మొక్కలు నాటేందుకు చాలా అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ సూచించారు. రేపటి పై డే డ్రై డే కార్యక్రమం ప్రతి గ్రామ పంచాయతీలో ఒక ఉద్యమంగా జరిగే విధంగా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ఉదయాన్నే గ్రామాలను సందర్శించి శ్రమదానం నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. జెడ్పీ సీఈవో యాదయ్య, డీఆర్డీవో ఉమాదేవి, డీపీవో రమణామూర్తి, ఎంపీడీవో , ఎంపీవోలు ఉన్నారు.

మొక్కలే జీవనాధారం :జెడ్పీ సీఈవో

మల్దకల్, ఆగస్టు 8 : మొక్కలే మానవజీవనానికి ఆధారమని జెడ్పీ సీఈవో కాంతమ్మ అన్నారు. మండలంలోని నాగర్‌దొడ్డి, శేషంపల్లి గ్రామాల్లో గురువారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలకు సీఈవో ముఖ్య అతిథి హాజరై ఆయా గ్రామాల్లో వీధులన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.

డెంగీపై అప్రమత్తంగా ఉండాలి

● డీఎంహెచ్‌వో చంద్రమోహన్

కొత్తకోట, ఆగస్టు 8 : డెంగీపై అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో చంద్రమోహన్ అన్నారు. గురువారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో డెంగీపై అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే దోమలు వ్యాప్తి చెందవని, నిల్వ ఉన్న నీటిలో దోమలు వ్యాప్తి చెంది వాటి వల్ల డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రత్యేకాధికారి సాయినాథ్‌రెడ్డి, శ్రీనివాసులు, పరిమళ, మహేశ్‌చారి, డాక్టర్ హసియాబేగం, జీహెచ్ఎం నిర్మలాదేవి ఉన్నారు.

విద్యార్థులకు తప్పిన ప్రమాదం

పెబ్బేరు, ఆగస్టు 8 : రంగాపురం వద్ద శుక్రవారం ఆగి ఉన్న స్కూల్ బస్సును వెనుక నుంచి ఆటో ఢీకొట్టింది. ఈ ఘటనలో విద్యార్థులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. పెబ్బేరు నుంచి రంగాపురం వెళ్లిన ప్రైవేట్ స్కూల్ బస్సును కర్నూల్ వైపు వెళ్తున్న ఆటో ఢీకొట్టగా ప్రమాదం సంభవించింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ

వడ్డేపల్లి, ఆగస్టు 8: మండలంలోని తిమ్మాజిపల్లె పాఠశాల విద్యార్థులకు ఎంపీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ అనిమిరెడ్డి అందజేసిన టీఎల్ఎం, లైబ్రరి బుక్స్, గేమ్స్ మెటీరియల్‌ను ఎంఈవో నర్సింహ విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు స్వచ్ఛంద సంస్థలు సహకరించడం సంతోషదాయకమని ఎంఈవో అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉదయం రాగిజావా, మధ్యాహ్న భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నారని బాగా చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో నాగేశ్‌యాదవ్, పరమేశ్, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సామూహిక మరుగుదొడ్లను నిర్మించాలి

అమరచింత, ఆగస్టు 8: పట్టణంలోని నాలుగోవార్డులో సామూహిక మరుగుదొడ్లను నిర్మించడంతోపాటు కూలేందుకు సిద్ధంగా ఉన్న ఇనుప స్తంభాలను తొలగించాలని సీపీఎం నాయకులు ఆజయ్ ఆధ్వర్యంలో కాలనీవాసులు గురువారం మున్సిపల్ కమిషనర్ నూరుల్‌నదీబ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రెండు రోజుల నుంచి ఇంటింటికీ తిరిగి సమస్యలను గురిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు శ్యాంసుందర్, వినోద్, నేపాల్, జాన్, రవి, రాజు ఉన్నారు.

'విద్యావ్యవస్థ నిర్వీర్యం'

అయిజ రూరల్, ఆగస్టు 8: కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని బింగిదొడ్డి పాఠశాలను సందర్శించారు. ఇందులో భాగంగా పాఠశాల శిథిలావస్థకు చేరుకుందని, విద్యార్థులు చదువుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠశాల పైకప్పు పెచ్చులూడి ఎప్పుడు కూలుతుందోనని విద్యార్థులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని విద్యనభ్యసిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి కొత్త భవనాలను నిర్మించాలని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు గోపాలకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

రెజ్లింగ్ క్రీడాకారిణికి వెల్లువెత్తిన మద్దతు

● అయిజలో విద్యార్థుల భారీ ర్యాలీ, మానవహారం

అయిజలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

అయిజ, ఆగస్టు 8: రెజ్లింగ్ క్రీడాకారిణి వినేశ్ ఫోగాట్‌కు మద్దతు వెల్లువెత్తుతోంది. పారిస్‌లో జరుగుతున్న అంతర్జాతీయ ఒలింపిక్ క్రీడల్లో 50కేజీల మహిళా రెజ్లింగ్ పోటీల్లో ఫైనల్‌కు చేరుకున్న వినేశ్ ఫోగాట్‌ను 100 గ్రాముల బరువు తేడాతో ఐవోసీ అనర్హత వేటు వేయడంతో భారతదేశ వ్యాప్తంగా వినేశ్‌కు మద్దతు లభిస్తుంది. గురువారం పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించి వినేశ్‌కు మద్దతు పలికారు. ఫైనల్‌కు చేరుకున్న వినేశ్ ఫోగాట్ ఆట తీరుతో ఎక్కడ పతకం భారతకు చేరుతుందోననే కుట్రతోనే 100 గ్రాములు బరువు అధికంగా ఉందని అనర్హత వేటు వేసిందని బీఆర్ఎస్వీ నాయకులు మల్లికార్జున్ పేర్కొన్నారు. క్రీడాస్ఫూర్తితో ఎంతో మంది క్రీడాకారులను ఓడించి ఫైనల్‌కు చేరిన భారత క్రీడాకారిణికి అవమానకరంగా ఐవోసీ అనర్హత వేటు వేసిందని విమర్శించారు. దేశం వినేశ్‌కు మద్దతుగా ఉందని, ప్రభుత్వం ఐవోసీతో చర్చించి అర్హత సాధించేలా చూడాలన్నారు. వినేశ్ తీసుకున్న రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వీరేశ్, మహేంద్ర, మారెప్ప, అంజిబాబు, పీఈటీ సుబ్బన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇద్దరు మహిళలు అదృశ్యం

ఉండవెల్లి, ఆగస్టు 8: ఇద్దరు మహిళలు అదృశ్యమైన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన సుంకన్న లక్ష్మీదేవి దంపతుల మూడో కూతురు మీనాక్షి(24) ఇంటర్ వరకు చదువుకొని వ్యవసాయ పనులకు వెళ్తున్నది. మీనాక్షి నానమ్మతో బుధవారం ఉదయం గుడికి వెళిపస్తానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. సాయంత్రమైనా ఇంటికి రాకపోవడంతో తల్లి లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. అలాగే చిన్నఆముదాలపాడుకు చెందిన గురుప్రసాద్ భార్య మేరమ్మ తన ఆరేండ్ల కుమారుడిని ఇంటి వద్ద వదిలి అదృశ్యమైనట్లు భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

గురుకుల విద్యార్థినికి అస్వస్థత

గట్టు, ఆగస్టు 8 : స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న విద్యార్థిని మానస గురువారం తీవ్ర అస్వస్థతకు గురైంది. వెంటనే గురుకుల సిబ్బంది ఆమెను పీహెచ్‌సీకి తరలించారు. అయితే బాలికను పరీక్షించిన మండల వైద్యాధికారి రమేశ్ మెరుగైన చికిత్స కోసం గద్వాల ఏరియా దవాఖానకు రెఫర్ చేశారు. కాగా విద్యార్థిని గద్వాలలోని ఏరియా దవాఖానలో కోలుకుంటుందని ఆయన చెప్పారు.

వ్యక్తికి రిమాండ్

పెబ్బేరు, ఆగస్టు 8 : పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామానికి చెందిన వడ్డె కురుమూర్తి అనే వ్యక్తిని శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. భార్య చనిపోవడంతో నిందితుడి పిల్లలు తమ్ముడి వద్ద ఉంటున్నారు. ఈ నేపథ్యంలో మద్యం మత్తులో తమ్ముడి భార్యతో అనుచితంగా ప్రవర్తించినందుకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన చెప్పారు.

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి

చిన్నంబావి, ఆగస్టు 8: నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని డీఎల్‌పీవో రఘునాథరెడ్డి అన్నారు. మండలంలోని బెక్కెం గ్రామంలో గురువారం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమణరావు, ఎంపీవో రామస్వామి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

కొత్తకోట, ఆగస్టు 8 : పట్టణంలోని శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి 8వ వార్డు కౌన్సిలర్ నాగన్నసాగర్ దంపతులు రూ. 25వేల విరాళాన్ని అందజేశారు. ఆలయ నిర్మాణ పనుల కోసం దాతల సహకారం అవసరమని కమిటీ అధ్యక్షులు తిమ్మన్న కోరారు. కార్యక్రమంలో బాలకొండయ్య, సాయిలుయాదవ్, శివకుమార్, సత్యం పాల్గొన్నారు.

ప్రపంచ జ్ఞానాన్ని అందించే నేస్తం పుస్తకం

వనపర్తి టౌన్, ఆగస్టు 8 : ప్రపంచ జ్ఞానాన్ని అందించే ఉత్తమ నేస్తం పుస్తకమని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో గురువారం పుస్తక సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు మానవ జీవితానికి చక్కటి దిశా నిర్దేశం చేసే మార్గదర్శకాలు అని వివరించారు. అందుకే నిరూపయోగంగా ఇండ్లలో ఉంచుకున్న అలాంటి గ్రంథాలను తాము సేకరించి ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. కేడీఆర్ నగర్‌కు చెందిన సత్యనారాయణగౌడ్ తనతో ఉన్న 200 గ్రంథాలను కళా వేదిక సభ్యులకు అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సాహితీ కళావేదిక ప్రతినిధులు సూర్యచంద్రశేఖర్,.రాములు, బైరోజు చంద్రశేఖర్, శ్రీనివాసులు, బుచ్చిబాబు ఉన్నారు.



పుస్తకాలను సేకరిస్తున్న సాహితీ కళావేదిక నాయకులు

డయల్ 100పై నిర్లక్ష్యం తగదు

● వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్

మాట్లాడుతున్న వనపర్తి ఎస్పీ గిరిధర్

వనపర్తి, ఆగస్టు 8(నమస్తే తెలంగాణ) : ప్రజలు ఆపదలో ఉపయోగించే డయల్ 100 కాల్స్‌పై నిర్లక్ష్యం చేయరాదని ఎస్పీ రావుల గిరిధర్ పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీసు వ్యవస్థను పటిష్టం చేయడంలో భాగంగా ఇటీవలే హైదరాబాద్‌లో ఎస్పీలు, ఇతర పోలీసు అధికారులకు డీజీపీ ఆధ్వర్యంలో నేర సమీక్ష నిర్వహించారు. ఇందులో ఉన్న ప్రధాన అంశాలపై ఎస్పీ గురువారం జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో జరిగిన ఏ ఘటనైనా తక్షణమే పోలీసులకు సమాచారం వచ్చేవిధంగా ప్రజా సంబంధాలు మెరుగు పర్చుకోవాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో క్రమబద్ధీకరణ జరగాలని, ఇందుకు అవసరమైన ట్రాఫిక్ జంక్షన్ల ఏర్పాటును గుర్తించాలన్నారు. 100 డయల్ ద్వారా వచ్చే సమాచారంపై బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ సిబ్బంది వెంటనే చేరుకొని సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలన్నారు. రౌడీ షీటర్స్‌పై నిఘా ఉంచాలని, వారి దినచర్యలు, ఇతర వ్యవహారాలను గమనిస్తూ ఉండాలని, ఇంకా సమస్యలను సృష్టించే ట్రబుల్ మంగర్స్‌ను గుర్తించి రౌడీ షీట్ ఓపెన్ చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని చెప్పారు. అలాగే ఆత్మకూర్ సర్కిల్ పరిధిలోని ఆత్మకూర్, అమరచింత, మదనాపురం మండలాల ఠాణాల్లో ఉన్న రౌడీషీటర్లు, అనుమానాస్పద వ్యక్తులు, పాతనేరస్తులకు గురువారం కౌన్సెలింగ్ ఇచ్చారు. సమీక్షలో అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్, డీఎస్పీ వెంకటేశ్వరావు, డీసీఆర్‌పీఏ ఎస్పీ కృష్ణ కిశోర్, ఎస్పీ ఇన్ సెక్టర్ ముని, సీసీఎస్ వనపర్తి, కొత్తకోట, ఆత్మకూరు సీఐలు రవిపాల్, నాగభూషణం రావు, రాంబాబు, శివకుమార్, ఎసైలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

● జోగులాంబ గద్వాల ఎస్పీ శ్రీనివాస రావు

మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాస రావు

గద్వాల అర్బన్, ఆగస్టు 8 : ప్రజలు ఆపదలో ఉపయోగించే డయల్ 100 కాల్స్‌పై తక్షణమే స్పందించాలని ఎస్పీ తోట శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర స్థాయి పోలీస్ అధికారులు ఈనెల 6వ తేదీన ఎస్పీలతో ఏడాది నేర సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ క్రమంలో ఎస్పీ తోట శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు..జిల్లా వ్యాప్తంగా నేరాల నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నేరాలపై అవగాహన కల్పిస్తూ నేరాలకు పాల్పడే వారి వివరాలు సేకరించి వారిపై చర్యలు తీసుకోవాలని అదేశించారు. కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, సీఐలు భీంకుమార్, రవిబాబు, టాటాబాబు, జములప్ప, ఎస్సైలు పాల్గొన్నారు.

నిధుల మంజూరుపై హర్షం

చిన్నంబావి, ఆగస్టు 8: మండలంలోని పెద్దమారురు గ్రామ పాఠశాలకు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నిధులు మంజూరు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ముందుగా రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో చైర్మన్ బగ్గారి నర్సింహారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ విద్యాసాగర్‌రావు, రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ , గ్రామ మాజీ సర్పంచ్ హుస్సేనయ్య, హెచ్‌ఎం రమణమ్మ, అలివే